www.suryaa.com
సూర్య
నేటి దినపత్రిక
అన్నమయ్య
గురువారం | 30 అక్టోబర్ 2025
పేజీలు 8





# వైసీపీ కెమెరామెన్‌తో నాటకాలా



**సుండుపల్లి,మేజర్ న్యూస్ :** వైసీపీ కెమెరామెన్‌తో టీడీపీపై తప్పుడు ఆరోపణలుచేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరించారు.బుధవారం సుండుపల్లి మండలంలో పర్యటించిన ఆయన మంగళవారం ఆరోపణలు వచ్చిన భూమిని అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకులు లాగా ప్రభుత్వ భూములు ఆక్రమించి వారికే మేము అద్దెకు ఇవ్వడం లేదనీ, అనవసరంగా టీడీపీపై విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయనీ,కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే ఇంట్లోనే పరిష్కరించుకోవాలని, భూ సమస్యలపై అధికారులు సమగ్ర విచారణ చేసి తప్పు ఎవరు చేసినా చర్యలు తీసుకోవాలని, తప్పుడు ఆరోపణలు చేస్తే పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వ అరాచకాలను, దోపిడీలను కూటమి ప్రభుత్వం అరికట్టేందుకు కృషి చేస్తున్నామని, వైసీపీకి కోవర్టులుగా పనిచేస్తే తగిన బుద్ధి చెప్తామన్నారు. సుండుపల్లి మండలంలో అన్ని భూములపై విచారణకు మేము సిద్ధంగా ఉన్నామని,దమ్ముంటే మిగిలిన వారు కూడా సిద్ధమా అని సవాల్ విసిరారు.పరిస్థితులను అడ్డం పెట్టుకొని టీడీపీకి చెడ్డపేరు వచ్చేలా కుట్రలుచేస్తే ఎవరు తవ్వుకున్న గోతిలో వాళ్ళే పడతారనీ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్లె రెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ మోహన్ బాబు నాయుడు, ఎల్వి రమణ, శివరాం నాయుడు, ప్రెసెంట్ బెల్లాల రమణయ్య సింగిల్ విండో ప్రెసిడెంట్ బెల్లాల రమణయ్య, యువ నాయకులు కిరణ్ కుమార్ నాయుడు, సురేష్ నాయుడు, ప్రసాద్ రాజు, ఎస్సీ నాయకులు చంద్రమౌళి, చిన్న సిద్ధులు, సుబ్బరామయ్య, ఇతర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

◆ టిడిపిపై తప్పుడు ఆరోపణలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి,,

◆ భూఆక్రమణలను అరికడతాం,

◆ వైసీపీ కథలు టిడిపి లో చెల్లవ్,,

◆ తప్పు ఎవరు చేసినా చర్యలు తప్పవు,,

◆ రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు









# ప్రజలకు అండగా నాయకులు ఉండాలి



* నాయకులకు అండగా నేనుంటా,,,

* పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదు,,,

* తప్పు ఎవరు చేసినా ఊరుకునేది లేదు,,,

* రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

**సుండుపల్లి,మేజర్ న్యూస్:** పార్టీ నే సుప్రీమ్, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని బలి పెట్టాలంటే కుదరదనీ, ప్రజలకు నాయకులు అండగా ఉంటే నాయకులకు నేను అండగా ఉంటాను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సుండుపల్లి తెలుగు తమ్ముళ్ల భరోసా ఇచ్చారు. బుధవారం సుండుపల్లి టిడిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసుండుపల్లి మండలంలో టిడిపికి మంచి ఆదరణ మిగతా 2లో

# ముంథాతో మునిగిన కాలనీలు

-ఎగువ హరిజనవాడ,మైనార్టీ కాలనీ లోకి నీరు,,

-అక్రమణలే మునకకు కారణం అంటూ ఫిర్యాదులు,,

-కాలనీలను పరిశీలించిన తహసీల్దారు



**పెనగలూరు,మేజర్ న్యూస్:** ఆక్రమణలతో ముంతా తుఫాన్ దెబ్బకు మునిగినకాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెనగలూరు మండలం పెనగలూరు పంచాయతీలో జిల్లా పరిషత్ హై స్కూల్ వెనుక వీధిలో ఎగువ హరిజనవాడ మరియు ముస్లిం మైనార్టీ కాలనీ ముంతా తుఫానుతో సుమారు 30 మిగతా 2లో



# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-స్కాలర్‌షిప్‌లు, తుఫాను పరిహారం పేరుతో మోసాలు**

**-జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**



**రాయచోటి,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పరిధిలో సైబర్ నేరాల ఉచ్చులో అమాయక ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు రైతులు చిక్కుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లా ప్రజలను అప్రమత్తం చేశారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో మోసాలకు పాల్పడుతున్న విషయం పోలీసుల దృష్టికి వచ్చిందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోవద్దని ఆయన గట్టిగా హెచ్చరించారు.

**ముఖ్యంగా గమనించవలసిన మోసపూరిత పద్ధతులు:**

**విద్యార్థులకు వల:** 'మీకు స్కాలర్‌షిప్ మంజూరైంది' అంటూ సైబర్ నేరగాళ్లు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కాల్స్ లేదా మెసేజ్‌లు చేస్తున్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు లేదా (వన్ టైమ్ పాస్‌వర్డ్) చెప్పమని అడిగి మోసాలకు పాల్పడుతున్నారు.

**రైతులకు నకిలీ పరిహారం:** ఇటీవల తుఫాను లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలకు నష్టం పరిహారం ఇస్తామంటూ రైతుల మొబైల్ ఫోన్‌లకు ఫ్రాడ్ కాల్స్ చేస్తున్నారు. పరిహారం పేరుతో మోసగాళ్లు సున్నితమైన సమాచారాన్ని సేకరించి డబ్బు కాజేస్తున్నారు.

**పాస్‌బుక్ వివరాల మాయాజాలం:** 'మీ పాస్‌బుక్‌లలో లేదా బ్యాంక్ ఖాతా వివరాలలో ఆన్‌లైన్‌లో పొరపాట్లు ఉన్నాయి, వాటిని సరిదిద్దాలి' అంటూ సైబర్ నేరగాళ్లు రైతులను టార్గెట్ చేస్తున్నారు. లింక్‌లు,లు అడిగితే జాగ్రత్త! ఈ నేరగాళ్లు తప్పులను సరిదిద్దే నెపంతో తెలియని లింక్‌లను క్లిక్ చేయమని లేదా వారి (వన్ టైమ్ పాస్‌వర్డ్), బ్యాంక్ వివరాలను చెప్పమని అడుగుతున్నారు. ఇలాంటి వాటిని ఎట్టిపరిస్థితిలోనూ వెల్లడించకూడదు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు రైతులు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్‌కు, మెసేజ్‌లకు స్పందించవద్దని ఎస్పీ గారు కోరారు. "ప్రభుత్వం తరపున కానీ, బ్యాంకుల తరపున కానీ ఎవరూ ఎప్పుడూ ఫోన్ చేసి మీ వ్యక్తిగత వివరాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్ లేదా ఓటీపీని అడగరు. ఇటువంటి కాల్స్/మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే అప్రమత్తమై, వాటిని విస్మరించాలి. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే, తక్షణమే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరు." మోసపోవద్దు! అప్రమత్తంగా ఉండండి! సురక్షితంగా ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.

# మదనపల్లె వైద్యచరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం

**- టిహెచ్ఆర్ (టోటల్ హిప్ రీప్లేస్మెంట్) సర్జరీ సక్సెస్**

**- భాస్కర్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి వైద్యచరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది.పట్టణంలోని సొసైటీ కాలనీలోని భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ రెడ్డి బుధవారం అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించారు.మదనపల్లికి చెందిన గంగిరెడ్డి తుంటి కీలునొప్పితో భాస్కర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చారు.ఈయనకు డాక్టర్ భాస్కర్ రెడ్డి టిహెచ్ఆర్ (టోటల్ హిప్ రిప్లేస్మెంట్) సర్జరీ చేసి దెబ్బతిన్న షిప్ కీలు భాగాన్ని తొలగించి దాని స్థానంలో కృత్రిమ భాగాలను (మెటల్ ప్లాస్టిక్ లేదా సిరామిక్ అమర్చడం) ఏర్పాటు చేశారు.దీనిని తెలుగులో మొత్తం తుంటి మార్పిడి అని అంటారు.ఈ సర్జరీతో గంగిరెడ్డి తుంటి కీలు నొప్పి నుండి ఉపశమనం లభించిందన్నారు.దీంతో ఆయన మెరుగైన కదలిక,ఎక్కువకాలం పనితీరు అందించడంతో డాక్టర్ భాస్కర్ రెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ నగరాల్లో ఉన్న ఆర్థో ఆసుపత్రులకు వెళ్లకుండా మదనపల్లిలోనే సర్జరీ పూర్తి కావడంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.మున్ముందు ఎముకలు,కీళ్ళ వైద్యంలో మరిన్ని మైలురాళ్లు అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ముంథాతో మునిగిన కాలనీలు

(మొదటి పేజీ తరువాయి)గృహాలలో నాలుగు అడుగుల మేర వచ్చి చేరింది. గతంలో జడ్పీ హైస్కూల్ గ్రౌండ్లో తీసిన కాలువ ఆక్రమణకు గురవడంతో పక్కిల కుంటలకు వెళ్లవలసిన నీళ్లు గ్రామం మీద వచ్చి పడడంతో ముసలి వాళ్లు, చిన్నపిల్లలు, గర్భవతులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ప్రభుత్వ అధికారులు కనీసం ముంపు బాధితులకు పరామర్శించి పునరావాస కేంద్రాలకు కూడా తరలించలేదు. ఒక్కసారిగా నీళ్లు వచ్చి ఇళ్లల్లోకి నీరు వచ్చి మునిగిపోవడంతో బియ్యము సరుకులు బట్టలు , విద్యుత్ బోర్డులు మునిగిపోవడంతో ప్రాణాలు పోతాయని భయముతో ప్రజలు తమ బంధువుల ఇళ్లకు పోయి తల దాచుకుంటున్నారు. అధికారులు తమను పట్టించుకోకపోవడంతో స్వయంగా ముంపు బాధితులు అందరూ తమ తెలిసిన వారి ద్వారా అధికారులకు చెప్పి పిలిపించి తమ ఇల్లు చూపించి బోరును విలపించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని హై స్కూల్ గ్రౌండ్‌లో కాలువ ఏర్పాటు చేసి పక్కీలకుంటలోకి వర్షపు నీటిని మళ్లించవలసిందిగా ప్రాధేయపడ్డారు. అలాగే 8 సంవత్సరాలుగా నోచుకోని సిపిడబ్ల్యు స్కీమ్ నీటిని పైప్ లైన్ కనెక్షన్ ఇవ్వవలసిందిగా తహసిల్దార్ ను కోరారు.



## ఆక్రమణలు తొలగిస్తాం: తహసిల్దార్ అమరేశ్వరి

కాలనీవాసులకు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్న ఆక్రమణలు తప్పనిసరిగా తొలగిస్తామని, మరోసారి ఇలా ఇళ్లల్లోకి నీరు రాకుండా ఉన్నతాధికారులకు విషయం తెలియజేసి చర్యలు చేపడతామని పెనగలూరు తాహసిల్దార్ అమరేశ్వరి తెలియజేశారు. కాలనీలోకి నీరు రావడానికి గల కారణాలను కాలనీవాసులు వివరించారని, తప్పనిసరిగా యుద్ధ ప్రాతిపదికన కాలనీలో ఉన్న నీరు బయటకి పంపించేందుకు చర్యలు తీసుకుంటూనే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు.



# ప్రజలకు అండగా నాయకులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)ఉండనీ, ప్రజల్లో ఉన్న ఆదరణను నాయకులు వినియోగించుకోవాలనీ,మంచి నాయకులు రాష్ట్రాన్ని పాలిస్తున్నారనీ, అదే స్ఫూర్తితో సుండుపల్లి మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, రాజకీయాలలో సేవే ముఖ్యం అని, నాటకాలతో రాజకీయాలలో కొనసాగలేమనీ,నాకు సుండుపల్లి మండలం అంటే ఎంతో గౌరవం సుండుపల్లి మండలం నాకు అత్తారిల్లు అని,సుండుపల్లి అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, నాయకులు మండల అభివృద్ధికి, పార్టీ పురోగతికి కృషి చేయాలనీ, పార్టీకి ఇబ్బంది పెట్టే పనులు చేస్తే ఎంత గొప్ప వారైనా ఇబ్బందులు పడతారన్నారు.అనంతరం సుండుపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీసు ఎదురుగా ఆటోలో వేచి ఉన్న వికలాంగులు షేక్ ఈనయ్ తుల్లా, షేక్ ముజుఫర్ వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలు విని అధికారులతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించారు. మూడు చక్రాల సైకిల్ వారికి అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల టిడిపి అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయుడు, ఎల్వి రమణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాం నాయుడు, సింగల్ విండో ప్రెసిడెంట్ బెల్లాల రమణయ్య, తిమ్మసముద్రం సింగల్ విండో రామ్నాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి, బీసీ సెల్ అధ్యక్షులు సురేష్, పించ యూనిట్ ఇంచార్జ్ చిన్న సిద్దయ్య, సుండుపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు సుబ్బరామయ్య, మైనార్టీ నాయకులు మేకలమాభాష, సురేష్ నాయుడు, యువ నాయకులు కిరణ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్ల నాయుడు, సుధాకర్ రెడ్డి, మోహన్ నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.





# మైనర్ బాలిక కేసులో సంచలనం

## -నరేంద్రకుమార్ రిమాండ్‌లో, వైద్యురాలిపై తదుపరి చర్యలు



**కేవి పల్లి మేజర్ న్యూస్:** కె.వి.పల్లి మండలం బసన్నగారిపల్లికి చెందిన నరేంద్రకుమార్ అలియాస్ నాని (22) మైనర్ బాలికపై కేసులో అరెస్ట్ కావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఎస్ఐ చిన్న రెడ్డప్ప నేతృత్వంలో పోలీసులు విచారణ జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నరేంద్రకుమార్‌ను ఈరోజు పీలేరు జడ్జి ఎదుట హాజరుపరచగా, జడ్జి 14 రోజుల న్యాయ రిమాండ్ విధించారు. ఎస్ఐ చిన్న రెడ్డప్ప మాట్లాడుతూ, విచారణలో కొత్త వివరాలు బయటకు వస్తున్నాయని, కేసుతో సంబంధం ఉన్న మరో నిందితురాలు డాక్టర్ మాధవీ రెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు.

# కాపర్ కేబుల్ వైర్లు చోరీ..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని గాలేటివారిపల్లికి చెందిన శ్రీనివాసులు సిమెంట్ ఇటుకల బట్టి ఫ్యాక్టరీ వద్ద మోటారుకు అమర్చిన కాపర్ కేబుల్ వైరును,అదే గ్రామానికి చెందిన ఈశ్వరప్పకు వ్యవసాయ బోరుకు అమర్చిన కేబుల్ వైర్ ను, ములకలచెరువుకు చెందిన నరేష్ వ్యవసాయ బోరు వద్ద, ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కత్తిరించుకొని వెళ్లారు. జరిగిన సంఘటనలను తెలుసుకున్న రైతులు బుధవారం ఉదయం కేబుల్ వైర్ల దోపిడీపై ములకలచెరువు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 160 మీటర్ల కాపర్ కేబుల్ వైర్లు 20000 రూపాయలు విలువ చేస్తాయని తెలిపారు.

# సురక్ష ఎక్స్ఛేంజ్ యాప్‌తో నకిలీ మద్యన్ని గుర్తించవచ్చు

## -పీలేరు ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో మద్యం షాపుల్లో తనిఖీలు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ప్రోహిబేషన్ & ఎక్స్చేంజ్ శాఖ సీఐ. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్. ఐ. గుణశేఖర్ పట్టణంలోని పలు మద్యం షాపుల్లోతనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతుసురక్ష ఎక్స్చేంజ్ యాప్" అనేది ఒక నిర్దిష్ట యాప్ కాదు, అయితే "సురక్ష" అనే పేరుతో వివిధ రకాల యాప్‌లు ఉన్నాయి, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో నకిలీ మద్యం గుర్తించడానికి ప్రభుత్వం ప్రారంభించిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ఒకటి. ఇది మద్యం బాటిల్‌లోని బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని ప్రామాణికతను నిర్ధారిస్తుందని తెలిపారు.ఏపీ ఎక్సైజ్ సురక్ష:ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన యాప్. నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు.యాప్ వినియోగదారులు మద్యం బాటిళ్లపై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అవి అసలైనవా కాదో తెలుసుకోవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సి హెచ్. గురువయ్య, ఎన్. యం. రత్నం, రెడ్డి శేఖర్, ఉమా మహేష్ పాల్గొన్నారు.

# మొరుసు గంగమ్మ పెద్దకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం అయ్యవారిపల్లి నందు వైస్సార్సీపీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మొరుసు నారాయణమ్మ తల్లి మొరుసు గంగమ్మ పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళ్లుఅర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన లివైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు షఫీ,తదితరులు పాల్గొన్నారు.







# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

## - బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్
## - సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాహుదా కాలువ,బాపన కాలువ,కురవంక కాలువలతోపాటు పలు నీటి కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం పట్ల బహుజన యువసేన (బీవైఎస్) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలపై గతంలో పలుమార్లు ఇరిగేషన్,మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు ఏమాత్రం చర్యలు తీసుకోకపోగా,అక్రమదారులకు అండగా నిలిచే విధంగా ప్లాన్ ఆమోదాలు,అనుమతులు మంజూరు చేస్తున్నారని బహుజన యువసేన ఆరోపించింది.అక్రమాలను నివారించాల్సిన అధికారులు,వాటికి పరోక్షంగా సహకరిస్తున్న తీరు పట్ల వారు తీవ్ర నిరసన తెలియజేశారు.ఒక పక్క మున్సిపల్ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తుంటే ఇరిగేషన్ అధికారులు అక్రమ కట్టడాలని ఫిర్యాదు చేసిన అడ్డుకోవడం లేదన్నారు.ఒకపక్క ఈ సమస్య ఇలా ఉండగా ట్రాఫిక్?కు ఆటంకంగా ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆర్‌అండ్‌బి (రోడ్లు మరియు భవనాలు) స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని,దీని కారణంగా రోడ్లు ఇరుకుగా మారి,పట్టణంలో భారీ ట్రాఫిక్ సమస్యలు,తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ఈ ఆర్‌అండ్‌బి స్థలాల ఆక్రమణలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు.అధికారులు వెంటనే మేల్కొని అక్రమ కట్టడాలపై తక్షణమే కూల్చివేత చర్యలు చేపట్టాలని,భవిష్యత్తులో ఇలాంటి వాటికి అనుమతులు ఇవ్వకుండా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.కాలువలు,రోడ్ల ఆక్రమణలకు కారణమైన అధికారులపై కూడా కఠినచర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు జిలాని బాషా,హరికృష్ణ,శశి కుమార్,ఆది, వినయ్,నజీర్ బాషా,లోకేష్,సాయి కిరణ్,సుబ్రహ్మణ్యం,బ్రహ్మ, మనీష్,కరుణాకర్ పాల్గొన్నారు.

# నేడు చిప్పిలిలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

## - జయప్రదం చేయాలని వైసీపీ యువనాయకులు మల్లికార్జున రెడ్డి పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నేడు అనగా గురువారం రచ్చబండ కార్యక్రమాన్ని చిప్పిలిలో నిర్వహిస్తున్నట్లు మదనపల్లి రూరల్ మండలం ఆర్టిఐ విభాగం అధ్యక్షులు,మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు చిప్పిలి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మదనపల్లి పట్టణం,రూరల్ మండలంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,విద్యార్థులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.పేదవిద్యార్థుల భవిష్యత్తు కోసం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించడం జరిగిందన్నారు.ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తి లేదని,దీనిని అడ్డుకుంటామని మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు.ఈ రచ్చబండ కార్యక్రమా నికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ వైసిపి పరిశీలకురాలు నూతన కాలువ అనూష రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి,జడ్పిటిసి ఉదయ్ కుమార్,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,పార్టీ ముఖ్య నాయకులు,సర్పంచ్,ఎంపీటీసిలు,ముఖ్య కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.



# గంజాయి విక్రయాలపై కొనసాగుతున్న పోలీసుల దాడులు

## - మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గంజాయి నిర్మూలనకు మదనపల్లె పోలీసుల దాడులు నిర్విరామంగా కొనసాగుతున్నాయి.సోమవారం మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషనులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా బుధవారం మదనపల్లె ఒకటవ పట్టణ పోలీస్ స్టేషను పరిధిలో గంజాయి విక్రయం కేసులో మరో ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.అరెస్టుకు సంబంధించి వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ,ఎస్ఐ అన్సర్ బాషాలు వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం,బసినికొండ అగ్గిపెట్టె కాలనీకి చెందిన విజయకుమార్ కురబలకోట మండలం,కసాయి వీధి చెందిన మహమ్మద్ అనీఫ్ లు స్థానిక నక్కలదిన్నె తండావద్ద ద్విచక్ర వాహనంలో వెళుతూ పోలీసులకు పట్టబడ్డారు. వారి వద్ద తనిఖీ చేయగా 1,800 గ్రాముల గంజాయి పట్టుబడింది.గంజాయిని బయటి వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు.దీంతో నిందితులపై ఎన్.డి.పిఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి,అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామన్నారు.

# గ్రామాలలో లోపించిన పారిశుద్ధ్యం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఈ మధ్యకాలంలో కుండపోత వర్షం కురవడంతో గ్రామాల్లో చెత్త మురుగునీరు నిలవడం, కుళ్ళి పోవడం గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు దోమల వల్ల ఇబ్బందులు పాలవుతున్నారు. మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వచ్చి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కాబట్టి తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి చర్యలు తీసుకుని మురుగు నీరు ఉన్నటువంటి గుంతలను పూడ్చి గ్రామాల్లో చెత్తను రోడ్లపైకి వేయకుండా తొలగించి, బ్లీసింగు , దోమల నివారణకు ముందులు పిచికారి చేసి, జబ్బులు బారి నుండి ప్రజలను కాపాడాలని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.దీనిపై సంబంధిత అధికారులు చొరవచూపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
30 అక్టోబర్ 2025

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి నాదిర్షా వలి

▪ ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు అందుకోవడం గర్వకారణం ▪ ఘనంగా సన్మానించిన తోటి ఉపాధ్యాయులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లె జిల్లా పరిషత్ (ఉర్దూ) ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న టి.అబ్దుల్ నాదిర్షా వలి జాతీయ ఉర్దూ ఉపాధ్యాయుడు అవార్డును అందుకోవడం శుభపరిణామమని తోటి ఉపాధ్యాయులు ప్రశంసించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా అందులో ఏపీలోని మదనపల్లె నియోజకవర్గం, నిమ్మనపల్లె మండలం ఉర్దూ పాఠశాల నుండి అబ్దుల్ నాదిర్షా వలి ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు అవార్డుతోపాటు బంగారు పతకం,ప్రశంసాపత్రం అందుకోవడం గర్వకారణ మన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుఎ.అపర్ణా దేవి,ఉపాధ్యాయులు ముంతాజ్ బేగం,గుల్జార్అహ్మద్,ఇర్షాద్అలీ,ఇర్ఫాన్ మసూద్, నయాజ్ ఖాన్,నౌషాద్ అలీ,ఖాదర్ వలి,నీల వేణి తదితరులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.నాదిర్షా వలి చక్కని విద్యా బోధనతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని,తద్వారా ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం తనకు పూర్తిసంతృప్తినిచ్చిందన్నారు.తానుఈ అవార్డు అందుకోవడంవెనుకనిమ్మనపల్లిఉర్దూ ఉన్నత పాఠశాల లోనితోటిఉపాధ్యాయులు,స్నేహితులు, శ్రేయోభిలాషులసహకారంఎంతోఉందన్నారు. ఇదే స్ఫూర్తితోమరింతనాణ్యమైన,సులభతరమైనవిద్యా బోధనతోవిద్యార్థులబంగారుభవిష్యత్తుకు బాటలు వేయడమేలక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## కుక్కల దొడ్డి బాలిరెడ్డిపల్లిలో ఏనుగులు పందుల దాడుల వల్ల రైతులకు నష్టపరిహారం చెక్కులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని అడవి జంతువుల దాడి వల్ల పంట నష్టపోయిన రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది. మండలంలో బాలి రెడ్డి పల్లి, కుక్కల దొడ్డి గ్రామంలో ఏనుగులు, పందుల దాడుల వల్ల రైతులు ఎదుర్కొన్న నష్టాలను పరిశీలించినప్రభుత్వవిప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి నష్టపోయిన రైతులకు పరిహారచెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మి పతి , ఫారెస్టర్ బాలచంద్రుడు డిఆర్ఓ ఎస్. చంద్రకళ, ఎఫ్ బి ఓ ఆర్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొని నష్టపోయిన రైతులైన కే. శ్యామల 38,400 రూపాయలు, బండి వాడల పూర్ణమ్మ 60 వేల రూపాయలు,కె వెంకటరమణ 38,400 రూపాయలకు పరిహార చెక్కులను ఫారెస్ట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొన్న ప్రతి ఇబ్బందిని ప్రభుత్వం గమనిస్తోందని, అడవి జంతువుల దాడులతో నష్టపోయిన వారందరికీ త్వరితగతిన పరిహారం అందించేందుకు తగినచర్యలుతీసుకుంటామనిఅన్నారు. ఇక ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్కన ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు లేదాజంతువులదాడులతో ఎవరూ నష్టపోకూడదనే దిశగాచర్యలుతీసుకుంటున్నామనితెలిపారు. గ్రామస్థులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కావరలక్ష్మి,అధికారులకుకృతజ్ఞతలు తెలిపారు.

## వై కోట చెరువును పరిసర ప్రాంతాలను పరిశీ లించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీ ధర్ , సాయి వికాస్ రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో వైకోట చెరువు పరిసర ప్రాంతాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి లు పరిశీలించారు.తుఫాను నేపథ్యంలో వైకోట గ్రామస్తులకు భరోసా కలిగించారు.మొంథా తుఫాను నేపథ్యంలో మండలంలోని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డితో కలిసి వైకోట చెరువు, పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తుఫాను నష్టం కారణంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కోవడానికి ఈ ఇద్దరు నేతలు గ్రామస్థులతో మాట్లాడారు. తుఫాను కారణంగా పంటలు, ఇళ్లు, చెరువులు, రవాణా మార్గాలు దెబ్బతిన్నాయా అనే అంశంపై వివరంగా విచారణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాలపై నిశితంగా దృష్టి సారించింది. ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి అవసరమైన సాయం చేరేలా అధికారులను ఇప్పటికే ఆదేశించాం. ఎవరూ ఇబ్బందులు పడకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజల భద్రతే తమకు ప్రాధాన్యం అని ఆయన స్పష్టం చేశారు.తుఫానుతో నష్టపోయిన ప్రతి కుటుం బానికి ప్రభుత్వ సహాయం తప్పక అందుతుంది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మహోత్సవాల ఫ్లెక్సీలు ఆవిష్కరణ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి ఆధ్వర్యంలో మండలంలోని ఊటుకూరు గ్రామంలో నిర్వహించనున్న కార్తీకమాస మహోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీలను బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి గోపి బాబు పర్యవేక్షణలో ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆలయ అర్చకులు ఫణిభూషణరావు, ఆలయ నిర్వాహకులు నాగా పృథ్వీపతి రెడ్డి, బాలరాజుసుబ్బరామరాజు, మూరి లక్ష్మీకర్ రెడ్డి, రాయపరాజు పెంచల రాజు తదితరులు భక్తకన్నప్ప ఆరాధించిన శివాలయంలో బుధవారం సాయంత్రం ఈ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. గురువారం నుంచి వారం రోజులపాటు జరిగే ఈ కార్తీక మాస మహోత్సవ ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలలో భక్తాదులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ధార్మికోపన్యాసాలు, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చే నెల 5వ తేదీబుధవారంకార్తీకదీపోత్సవంఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ప్రమాదకరపు అంచులో ఉన్న రైల్వే బ్రిడ్జిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మండలంలో మొంథా తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండల ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి లోకి వర్షపు నీరు చేరి ప్రమాదకరస్థాయిలో ఉండడంతో బుధవారం బ్రిడ్జిని పరిశీలించి తక్షణమే మోటార్లు పెట్టి నీటిని తోడు వేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాబోయేధీ కూడా వర్షకాలమే కాబట్టి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సర్పంచ్ జైపాల్ రెడ్డికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌సాయికిషోర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గా నాగేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డినీ సన్మానించిన ఎంపీటీసీలు సర్పంచులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డినీ విదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా స్థానికఎంపీడీవోకార్యాలయంలోఆయననుఘనంగా శాలవాలతో పూలమాలతో సత్కరించిన వైయస్సార్ సిపి ఎంపీటీసీలు నూక మహేశ్వర్ రెడ్డి, బండారు మల్లికార్జున ,సర్పంచులు కస్తూరి రామకృష్ణయ్య, నాయిని హరికృష్ణ రెడ్డి,చెంగల్‌రెడ్డి,నాయకులుఅనిల్‌రెడ్డి,తేజరెడ్డి,షఫీ, శ్రీరాములు, సుబ్రమణ్యం కార్యకర్తలు అభిమానులు సన్మానం చేసిన వారికి రామిరెడ్డి ధ్వజారెడ్డి , వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు



# క్లౌడ్ కంప్యూటింగుతో పుష్కలమైన ఉద్యోగావకాశాలు

- మిట్స్ డీమ్డ్ యూనివర్శిటీలో అతిథి ఉపన్యాసం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు కృత్రిమ మేధస్సు (ఏఐ) మరియు క్లౌడ్ కంప్యూటింగ్ డేటా నుండి తెలివైన పరిష్కారాలను రూపొందించడం అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిగవీటి హరినాథ్ రెడ్డి,సీనియర్ ఎస్.ఎఫ్.సి.సి డెవలపర్,వాల్టెక్ ఇండియా సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటాను సమర్థ వంతంగా వినియోగించుకుని,ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్ మరియు క్లౌడ్ టెక్నాలజీల సహా యంతో స్మార్ట్ సొల్యూషన్‌లుగా మార్చడం ద్వారా సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోం దని తెలిపారు. డేటా ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా కొత్త అవకా శాలు సృష్టించబడుతున్నాయని, భవిష్యత్తు ఉద్యోగాలు మరియు నైపుణ్యాల రూపురేఖలు ఈ సాంకేతికతలపై ఆధారపడతాయని పేర్కొన్నారు. కృత్రిమమేధస్సుఆధారితసాంకేతికతలు ప్రపంచాన్ని ఎలా మారుస్తున్నాయో వివరించారు. పరిశ్రమలు, విద్యా రంగం,ఆరోగ్య,రవాణా,ఆర్థిక వ్యవస్థలలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు .ప్రస్తుత ఆకర్షణీయమైన కెరీర్ ఆప్షన్స్‌లో క్లౌడ్ కంప్యూ టింగ్ (క్లౌడ్ కంప్యూటింగ్) ఒకటిగా నిలుస్తోంది అని,వ్యాపారాలు,ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడంలో భవిష్యత్తులో మనకు అవస రాలకు తగినట్లుగా సాంకేతికతను తీసుకురా వడంలో క్లౌడ్ కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తోం దన్నారు. అందుకే క్లౌడ్ కంప్యూటింగ్ నేర్చుకోవడం ద్వారాఅపరిమితమైనఉద్యోగావకాశాలు పొం దొచ్చుఅని,తాజాగాఅమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడ బ్ల్యూఎస్) కూడా క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యతతో ట్రైనింగ్ ప్రోగ్రామ్ తీసుకొచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధ్జిపతి డాక్టర్ ఆర్.కల్పన, కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.చొక్కనాథన్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మా భూమిని కాపాడండి మహా ప్రభో



**గాలివీడు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ గాలివీడు మండలం యమ్ ఆర్ వో కి వినతిపత్రం సమర్పించారు. గాలివీడు మండలం నూలివీడు గ్రామంలోని ఆవులకుంట ఆనందమ్మ. భర్త ఆవులకుంట క్రిష్ణ వారి గాలివీడు మండలం నూలివీడు గ్రామం లోని భూమి సర్వే నెంబర్ 2446 గల ఈ సర్వే నెంబర్ ప్రకారం 1,30 ఎకరాలు భూమి ఉంది. కావున కొంత మంది అక్రమంగానే మా భూమిని కబ్జా చేసుకుని తరచూ దారి ఒడ్డున బెదిరింపు చేస్తున్నారు. కావున మాకు పూర్వకాలం నుంచి అన్ని ఆధారాలు మా తాత గారు కాలంనాటి నుంచి ఉన్నాయి. మరి కొందరు నూలివీడు లోని మరి కొందరు(1) పి. ఇరగంరెడ్డి తండ్రి పి చిన్నపరెడ్డి. (2).సి ఓబులమ్మ భర్త సి వెంకట్ రెడ్డి. (3) పి బాలక్రిష్ణ రెడ్డి. తండ్రి. పి వెంకట్ రెడ్డి. వారు అందరూ కలిసి నా పేరు ఆవులకుంట ఆనందమ్మ, భర్త ఆవులకుంట క్రిష్ణ మాపై బెదిరించి కట్టెలతో కొట్టి చంపుతాము మీ అంతు చూస్తామని వీళ్ళు(1) పి. ఇరగం రెడ్డి తండ్రి పి చిన్నపరెడ్డి. (2).సి ఓబులమ్మ భర్త సి వెంకట్ రెడ్డి. (3) పి బాలక్రిష్ణ రెడ్డి. తండ్రి. పి వెంకట్ రెడ్డి. తరుచుగా బెదిరింపు చేస్తున్నారనీ, కావున గతంలోనే చాలా సార్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి, గాలివీడు మండలం తాహాసీల్దార్ కి చాలా సార్లు మా భూమిని మాకు రి సర్వే చేసి హద్దులు ప్రకారం మాకు న్యాయం చేయాలని కొరినామన్నారు. కావున అన్నమయ్య జిల్లా కలెక్టర్, గాలివీడు మండలం యమ్ ఆర్ వో ఫోన్ చేసి వారి మాట్లాడితే సరేలే మేము రి సర్వే చేయించి వారి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీలు ఇచ్చారు. కావున గత 3సంవత్సరాలు నుంచి ఎటువంటి స్పందన రాలేదు. కావున ఇప్పటికైన మాకు ఎటువంటి రచ్చలు వద్దు, గలాటలు వద్దు , మాకు బ్రతుకుతున్నాది భూమి మీద పంటలు సాగు చేసుకుంటూ మా భూమిని మాకు రి సర్వే చేసి ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేయాలని మిమ్మల్ని కోరుతున్నామనీ తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గుండాలకోన జలపాతాలు

నీటి ప్రవాహం తగ్గినంతవరకు స్వామి దర్శనం లేనట్టే



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** తుఫాను రానే వచ్చింది కార్తీకమాసంలో ఆ దేవ దేవుని దర్శన భాగ్యానికి వెళ్లాలంటే కొండ కోనల నడుమ వెలసిన గుండాల కోన కర్మాటేశ్వర స్వామి, దివ్యదర్శన భాగ్యం ఇక లేనట్టేనా అని భక్తులు అంటున్నారు. తుఫాన్ కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న గుండాల కోన జలపాతాలు వాటిని చూసేందుకు ప్రజల ఎక్కడికి వెళ్ళకూడదు నా ఆకాంక్ష పెట్టిన అధికారులు ఎప్పుడెప్పుడు వెళ్లి ఆ అందాలను తిలకించుదామా అని భక్తులు. ఏది ఏమైనా నదీ ప్రవాహం ఎక్కువ ఉన్నచోట అధికారులు ఇచ్చిన సూచనలు పాటిస్తూ అలాంటి ఆలయాల దర్శనానికి పోవాలని ప్రభుత్వ యంత్రాంగం ముక్తకంఠంతో ప్రజలకు తెలియజేస్తుంది. గుండాల కోన లోని మూడుగుండాలనుండిఉధృతంగానీరుప్రవహిస్తుంది. విశేషంగా కార్తీకమాసం లో గుండాలకోనలో ప్రత్యేక పూజ లు నిర్వహిస్తారు. ఈ మాసంలో వర్షాలను దృష్టిలో పెట్టుకొని స్వామి వారి దర్శనానికి కాస్త ఆటంకం జరిగిందన్నమాట వాస్తవమేనైనా ప్రజల జాగ్రత్తలు కొరకే అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. చూడ చక్కని అందాలు కొండ కోనల నుండి జాలువారుతున్న జలపాతాలు. చల్లటి గాలులు చూడ చక్కని అందాలు గుండాల కోనకే సొంతం అన్న విధంగా ప్రకృతి విలయతాండవం చేస్తుందేమోనన్న ముందస్తు చర్యల్లో భాగంగాఅన్నిశాఖలఅధికారులుఆంక్షలు పెట్టారు. ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నట్లు ఇందులో కూడా ఉన్నత స్థాయి అధికారుల సూచనల మేరకే ఇలాంటి నిర్ణయాలు తీసుకోబడతాయని అధికారులు వివరిస్తున్నారు.

# సబ్ కలెక్టర్‌ను కలిసిన శ్రీశైలం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేటలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రాజంపేట హెచ్ ఎస్ భావనను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కొద్ది సేపు రాజంపేట ప్రాంతవిషయాల పైన కొత్త జిల్లాలు ఏర్పాటు గురించి మీకేమైనా సమాచారం ఉందా స్థానిక విషయాల పైన కొద్దిసేపు చర్చించడం జరిగింది వారిని శ్రీశైల దేవస్థానం స్వామివారి అమ్మవార్ల దర్శనానికి రమ్మని ఆహ్వానించడం జరిగింది సానికూలంగా స్పందిస్తూ తప్పకుండా వస్తానని వారు చెప్పడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ఉద్దండం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అనంతయ్యగారిపల్లి సర్పంచ్ శింగనమల రాజారెడ్డి కుమార్తె శింగనమల మానస ఇటీవల విద్యుత్ షాక్ గురై మృతి చెందడంతో బుధవారం మధ్యాహ్నం వారి స్వగ్రామమైన రాజుగారిపల్లి నందు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజా రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజ, పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు మురే శంకర్ రెడ్డి, బికే.మని,వైస్ సర్పంచ్ దుర్గా రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# మూలకు చేరిన సోలార్ ప్లాంటు

తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని అధికార యంత్రాంగం

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ నూతన గడ్డపల్లెలో గ్రామస్తులకు త్రాగినీటి సరఫరా కు సోలార్ ప్లాంటును అధికా రులు ఏర్పాటు చేశారు అయితే కొద్దిరోజులు ఈ ప్లాంట్ బాగా పనిచేస్తుంది తర్వాత మూలకు చేరింది వీటి మరమ్మతులను పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ ఏర్పాటుచేసిన పలకాల కూడా మిగిలిపోయాయి అప్పటినుంచి గ్రామంలో నీటి సమస్య మొదలైంది విద్యుత్ మోటారు సోలా ద్వారా నడిచేది ప్రస్తుతం కరెంటు ఉంటే మోటారు నడుస్తుంది కరెంటు ఉన్న సమయంలో మాత్రమే తాగునీటిని పట్టుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు సోలార్ను బాగు చేయించమని పలుమార్లు గ్రామస్తులు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేని తెలియజేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సోలార్ ప్లాంట్ ను బాగు చేసి గ్రామస్తులకు నీటి సమస్యను తీర్చాలని వారు కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
30 అక్టోబర్ 2025

## చెరువు మరువను పరిశీలించిన ఎంపీడీవో



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపూరుకోట పంచాయతీలో చెరువుమరవను బుధవారం ఎంపీడీవో హరి నారాయణ పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న మొంథా తుఫాను వర్షాలకు మండలంలోని పలు చెరువులు నిండి మరవలు వెళ్తున్నాయి. వేపురు కోటచెరువు నుండి మరవ వెళ్తుండడంతో చెరువు మరవను ఎంపీడీవో హరి నారాయణ పరిశీలించారు. చెరువు నుండి మరువ వెళ్తుండడంతో అది దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరవ నీరు వేగంగా వెళ్లేటప్పుడు వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం వేపూరు కోట సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను పరిశీలించారు. ఆధార్ కార్డులలో చేర్పులు మార్పులు చేసేటప్పుడు తప్పులు దొరలకుండా ఆధార్ కార్డులలో వివరాలు పొందుపరిచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి, సచివాలయం కు వచ్చే ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో వెంట పిఆర్ఏఈ బాల సుబ్రమణ్యంలు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎంపికైన నాగిరెడ్డి పల్లె విద్యార్థి



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కోమటిగుంట అశోక్ ఇటీవల జరిగిన అండర్ 14 బాలుర వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.కడప మాంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన పోటీల్లో పదో తరగతికి చెందిన అశోక్ వాలీబాల్ పోటీల్లో తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగంగనపల్లివెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీ తదితరులు బుధవారం అశోక్ ను అభినందిస్తూ జ్ఞాపిక, పుస్తకం, పేనా బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలోజీవశాస్త్రఉపాధ్యాయులు రాజేంద్ర పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు,రేషన్ కార్డులు అందించాలి

### స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలిచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలు వురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## భూగర్భ జలాలు పెరుగుదలలో కృషిచేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు

- మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమంలో 9,10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** గత నెల రోజుల కాలంలో 3.4 మీటర్ల భూగర్భ జలాలు పెరుగుదలలో కృషిచేసిన అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపి మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమంలో 09 మరియు 10 తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాట్సాప్ ద్వారా ప్రభుత్వము అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.... సబ్ కలెక్టర్లు ఆర్డిఓ తాసిల్దార్లు మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు నీటిపారుదల శాఖ హౌసింగ్ శాఖ తదితర శాఖల అధికారులు మరియు సిబ్బందితో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పిజిఆర్ఎస్ ద్వారా అందిన సమస్యల పరిష్కారం వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల నుండి వివిధ అంశాలపై తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కు అవసరమయ్యే భూసేకరణ రీ సర్వే చిన్న తరహా నీటిపారుదల స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద ఎక్కువమంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో ఎక్కువగా అవగాహన కల్పించి వాట్సాప్ ద్వారా సేవలను వినియోగించుకునేలా చేయాలన్నారు. వాటర్ గ్రిడ్ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖకు అవసరమయ్యే భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. చిన్న తరహా నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ గత నెల రోజుల కాలంలో అన్నమయ్య జిల్లాలో దాదాపు 3.4 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయని దీనికి కృషి చేసిన నీటిపారుదల శాఖ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాబోయే ఎండాకాలంలో భూగర్భ జలాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రీ సర్వే పై సమీక్షిస్తూ మొదటి ఫేస్ లో చేసిన తప్పులు రెండవ ఫేస్ లో చేయకుండా చూడాలని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ శాఖ పై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి సాధించాలని ఆదేశించారు. ఆవాజ్ ప్లస్ సర్వే కార్యక్రమాన్ని 5 నవంబర్ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని 100% జరిగేలా చూడాల న్నారు. చెత్త సేకరణపై ప్రజాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామపంచాయతీలు చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ పరిపాలన పై సమీక్షిస్తూ మునిసిపాలిటీలలో నీటి సరఫరా జరిగే పైప్ లైన్లు డ్రైనేజీ పైప్లైన్లు కలవకుండా చూడాలని మంచినీరుకలుషితంకాకూడదని దీనికి చేపట్టాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉండాలని, భోజనం సమయానికి ప్రజలకు అందేలా చూడాలన్నారు. మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమం పై సమీక్షిస్తూ విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో పదవ తరగతి ఎంతో కీలకమనిఆదశలోసరైన మార్గాన్ని చూపించగలిగితే సమాజంలో అభివృద్ధిని చూడ వచ్చని పేర్కొన్నారు వారంలో రెండు రోజులపాటు జిల్లాలోని ప్రతి పాఠశాలలో9 మరియు 10వ తరగతి విద్యార్థులపై దృష్టి సారించి మ్యాథమెటిక్స్ సైన్స్ మరియు ఇంగ్లీష్సబ్జెక్టులలోవిద్యార్థిని విద్యార్థుల అభ్యసనాన్ని సమీక్షించాలని అధికారు లను ఆదేశించారు. తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేసేటప్పుడు రెండు సంవత్సరాలు వరుసగా రాష్ట్రస్థాయి పేపర్లు జిల్లా నుంచి ఎంపికయ్యారని అత్యుత్తమ పాస్ పర్సంటేజ్‌ను మన్యం జిల్లాలో ఈ కార్యక్రమం ద్వారా సాధించగలిగామని తెలిపారు. మన జిల్లాలో తుఫాను తీవ్రత ఎక్కువగా లేనప్పటికీ అధికారులు సిబ్బంది అన్ని రకాల చర్యలు తీసుకున్నారని భవిష్యత్తులో ఇటువంటి తుఫాను వచ్చే సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎస్ఓపిని తయారుచేసుకునిసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.




## బోనాసి విలియం బాబుకు ఆస్ట్రేలియాలో కీలక బాధ్యతలు

- మెల్బోర్న్ ఐయన్సి సోషల్ మీడియా కో-ఆర్డినేటరుగా ఎంపిక
- మాజీ క్రిస్టియన్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి జాన్ బాబు హర్షం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** యన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ ఐయన్సి సోషల్ మీడియా కో-ఆర్డినేటరుగా మదనపల్లి తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ విభాగం నాయకులు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి జాన్ బాబు కుమారుడు విలియంబాబు బోనాసి ఎంపిక కావడంపైన మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు,క్రైస్తవ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.మెల్ బోర్న్ లో చదువుకుంటున్న విలియం బాబు బోనాసి ఇటీవల మెల్బోర్న్ లో పర్యటించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎపి మంత్రి నారా లోకేష్ బాబును కలుసుకోవడం జరిగింది.ఇది జరిగిన కొన్నిరోజుల్లోనే విద్యార్థి దశలోనే తెలుగుదేశం పార్టీ సేవకు ముందుకు రావడంపై స్వాగతించారు.యన్ఆర్ఐ తెలుగు దేశం పార్టీ మెల్బోర్న్ ఐ.యన్.సి నూతన కార్య నిర్వాహక కమిటీ (2025-2027)ని ప్రకటించారు.ఇందులోప్రెసిడెంట్ వినీల పాలడుగు, ఉపాధ్యక్షుడు (కళ్యాణి) చిన్ని కుర్ర,సెక్రటరీగా రవితేజ కొడాలి,జాయింట్ సెక్రటరీ దుర్గాప్రసాద్ పాలకొల్లు,కోశాధికారి తన్మై ఎడార,మీడియా అండ్ ఐటీ కోఆర్డినేటరుగా విలియం బాబు బోనాసి పలువురు,సలహా బోర్డు సభ్యుడు ఎంపిక కావడం జరిగింది.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను ఎన్నారై సమాజంలో ప్రోత్స హించడం కోసం కృషి చేయడం జరుగుతుందని విలియం బాబు బోనాసి పేర్కొన్నారు.టిడిపి అభివృద్ధికి తమ సం పూర్ణ మద్దతు ఇవ్వడంతోపాటు సామజిక మాధ్యమాలలో విస్తృతం చేస్తామని తెలిపారు.పార్టీ నాయకత్వం, ప్రజాసేవ,సాంస్కృతిక కార్యక్రమాలలో యువత, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్స హించడం జరుగుతుందన్నారు.మదనపల్లి టిడిపి క్రైస్తవ విభాగం నాయకులు బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ తన కుమారుడు విలియం బాబు బోనాసి విద్యార్థి దశలోనే తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ మెల్బోర్న్ మీడియా అండ్ ఐటీ కోఆర్డినేటరుగా బాధ్యతలు తీసుకోవడం పట్ల అభినందనలు తెలిపారు.నేటి యువతకు చదువుతోపాటు,సమాజ సేవపై బాధ్యత అవసరమని,ఇందుకు పార్టీ సరైన మార్గంలో వెళ్ళడానికి దోహద పడుతుందన్నారు.

# మాజీ సైనికుల కుటుంబాలకు కంచర్ల శ్రీనివాసులు నాయుడు సేవలు అమోఘం

- మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్ చైర్మనుగా అవకాశం కల్పించాలి - ఉమ్మడి చిత్తూరు జిల్లాల మాజీ సైనికుల కుటుంబాల విన్నపం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్ చైర్మనుగా మదనపల్లికి చెందిన కంచర్ల శ్రీనివాసులు నాయుడును నియిమించాలని పలువురు కోరుతున్నారు.సుమారు 20 ఏళ్లపాటు భారతదేశ ప్రజలకు రక్షణగా ఉండి సేవ చేశారు.ఆ తర్వాత ఈయన పదవీ విరమణ పొందారు.మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడిగా గత 20 సంవత్సరాలుగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు తన సేవలను అందిస్తున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మాజీ సైనికుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ పరిష్కారం చేస్తూ కంచర్ల తన సేవలను అందిస్తున్నారు.మాజీ సైనికుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు,భూములు,పింఛన్లు,ఇతర సమస్యలను ఆయన దగ్గరుండి పరిష్కరిస్తున్నారు.ప్రతి రెండు లేక మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ,వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికుల సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేస్తుంది.ఒకవేళ ఏర్పాటు చేస్తే కంచర్ల శ్రీనివాసులు నాయుడును కార్పొరేషన్ చైర్మనుగా నియమిస్తే తన సేవలకు గుర్తింపు ఇచ్చేవారవుతారు.ఈయన మదనపల్లి కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యంగా హిందూ స్మశాన వాటిక కోసం పోరాటం చేశారు.రామాచార్లపల్లి వద్ద హిందువుల మృతదేహాలను పూడ్చేందుకు స్థలాన్ని కేటాయించేలా కృషి చేశారు.బోయకొండ మార్గంలో అనాథ వృద్ధాశ్రమం నెలకొల్పి వారికి తోడుగా నిలిచారు.ఎలాంటి ఆదరణ లేని,వృద్ధులైన వారికి కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి,చివరి దశలో కుటుంబ పెద్దగా ఆదుకు న్నారు. అనాథ శవాలు,నిరుపేదల శవాల కోసం వైకుంఠ వాహనాన్ని ఏర్పాటు చేశారు.వందలాది మృతదేహాలనుస్మశానాలకుతీసుకెళ్లి దహనక్రియలు నిర్వహించారు.మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఓ మాజీ ప్రజాప్రతినిధి సైనికుల స్థలాన్ని ఆక్రమిస్తే అనేక సంవత్సరాలపాటు ఉద్యమించారు.అగ్రిగోల్డ్‌బాధితుల కోసం ధర్నా,రాస్తారోకోలుచేసివారికి న్యాయం జరిగేలా కృషి చేశారు. ఇలా అనేక రకాలుగా మదనపల్లిలో కంచర్ల శ్రీనివాసులు నాయుడు తన సేవాకార్యక్రమాలను ప్రజలకు అందించారు.ఆయన చేసిన సేవలను గుర్తించి టిడిపి అధిష్టానం తగిన ప్రాధాన్యత కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వరద నీటిని తొలగింపు చర్యలు చెప్పటిన అధికారులు



**నందలూరు మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు భారీగా ఇండ్ల మధ్య చేరడం తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బుధవారం యుద్ధ ప్రాతిపదికన ఎంపిడిఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ పంచాయతీ సిబ్బందితో కలసి మోటర్ల సాయంతో మరియు ప్రక్క కాలువల ద్వారా వరద నీటిని తొలగించడం జరిగింది. దోమలు, దుర్వాసన, విషాపురుగుల సంచారం తో భాద పడుతున్న ప్రజలకు కొంత ఊరట కల్గిన్నట్లు అయింది. నీళ్లు మొత్తం పోయే వరకు మోటర్ల ద్వారా తొలగించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీలో దిగువ నిర్మించుకున్న ఇండ్ల మధ్య లోనికి మాత్రమే నీళ్లు రావడం జరిగిందని, దీనిపై పై స్థాయి అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.



# ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి బి.కొత్తకోట మండల సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.తంబయ్యశెట్టి, జి.రఘునాథ్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.అష్రఫ్ అలీలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారంపట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన బొంబాయి నగరంలో ఏఐటియుసి ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమే కాక,దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలుచేసిందని,అసాధారణత్యాగాలు, బలిదానాలు, పోలీస్ దాష్టికాలు,శిక్షలు,మరణ దండలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందని కొనియాడారు.దేశ ప్రజలలో భాగోద్వేగాలను రెచ్చగొట్టి,




అనేక హామీలను ఇచ్చి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం,ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజావ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని విమర్శిం చారు .అనేక త్యాగాలతో, కార్మిక వర్గ పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకు వచ్చిందని,కార్మిక వర్గాన్ని బ్రిటిష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నదని విమర్శించారు. పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ మరియు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి, కష్ట జీవులు ఏమీ కొనలేని ఏమీ తినలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు.రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలుపరచడంలోనూ,రాష్ట్రంలోవున్న అసంఘటిత రంగ కార్మికులందరికీ సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 31వ తేదీ అనగా(శుక్రవారం) స్థానికపీటీఎంరోడ్డు నందుగల ఏఐటియుసి జెండా దిమ్మె వద్ద జరిగే ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవవేడుకలలోకార్మికవర్గంపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రం ఏర్పాటు

- పరిశీలించిన మండల స్థాయి అధికారులు

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : మొంతా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల కేంద్రం పెద్దమండ్యం ఆదర్శ పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ పునరావాస కేంద్రాన్ని తహసిల్దార్ తేజశ్విని,ఎంపీడీవో శ్రీధర్ రావు,ఎస్.ఐ వెంకటేశ్వర్లు పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తు న్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే తగుచర్యలు చేపడుతామన్నారు.

# వైకాపా యువజన విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

- డిస్ట్రిక్ట్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్సిపి యువజన విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని వైకాపా యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు పేర్కొన్నారు.ఇటీవల పార్టీ అధినాయకత్వం నరసింహులు నాయుడుని డిస్ట్రిక్ట్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మంగళవారం మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలోస్థానికవైసీపీకార్యాలయంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నరసింహులు నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు.ఆయన సూచనలు,సలహాల మేరకు పనిచేసేపార్టీబలోపేతానికితనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అంతేకాకుండా వైఎస్ ఆర్సిపి గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి



ప్రజలకు వివరిస్తామన్నారు.నిస్సార్ అహమద ఆధ్వర్యంలోమదనపల్లి నియోజకవర్గంలో వైసీపీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తాననిస్పష్టంచేశారు.తననుజిల్లా ఎగ్జిక్యూ టివ్ మెంబరుగా నియమించి నందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదన పల్లె సమన్వ యకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,జన్నే శేషాచలపతి నాయుడు లకు పేరుపేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కలిసిన యల్లటూరు శ్రీనివాసులు

**రాజంపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను బుధవారం వారి కార్యాలయంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విశ్రాంత పోలీస్ అధికారి కడిమెల్ల శ్రీనివాసరాజు, గంగారపు శివ, వేగి శరత్ బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ రాజు చెరువును సందర్శించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

## ప్రవాహిత ప్రాంతాలను సందర్శించిన ముక్క సాయి వికాస్ రెడ్డి





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను జల్లెడ పట్టిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, బుధవారం, మండల పరిధిలోని జిల్లాలో అతిపెద్ద రెండవ చెరువుగా ఎల్లమ్మరాజు చెరువు ను సందర్శించారు, అలుగు పొర్లుతున్న వద్ద పరిశీలించారు. చెరువు కట్ట నాణ్యతను అధికారులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా నదీ ప్రవాహప్రాంతాలప్రజలుపరిస్థితులను పూర్తిస్థాయిలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులోకి చేరిన వరద నీటి స్థాయి చెరువు కట్ట పరిస్థితి కాలవల మరమ్మత్తులు వంటి అంశాలను నాయకులతో కలిసి సమక్షించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వరద ఇంకా వచ్చే అవకాశం ఉందని ముందస్తుగా సంబంధిత అధికారులను అన్ని జాగ్రత్తలు తీసుకునేలా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎక్కడే కానీ ఇబ్బంది జరగకుండా చూడడం కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. వాగులు వంకలు ప్రవాహిత ప్రాంతాల వద్ద ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. చెరువు నిండడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని రైతు ఆనందమే దేశానికి రక్ష అన్నారు. మండల వ్యాప్తంగా భారీగా వర్షాలు కురవడంతో రైతులకు ఎక్కడైనా నష్టం వాటిల్లిందా పంట పొలాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు తెలియజేశారు. నీట మునిగిన పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి నీటి బొట్టు వృధా కాకూడదని నీటిని ఒడిచిపట్టే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ బాబు, జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ శివకుమార్ రాజు, పవన్ రాజు, పెద్దం గారి సాయి, మద్దూరి మన్మధ, బొంతల శివ నాగేశ్వరరావు, కావేరి అవినాష్, యానాది రాజు, వడ్డేపల్లి మేస్త్రి సుధాకర్, కూటమి నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రహదారులున్న బస్సు సౌకర్యం ఏది ?

## ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో గ్రామీణ ప్రాంతాలకు తారు రోడ్లు ఉన్న బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పెడుతున్నారు నిత్యం గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది ఆటోలో ఎక్కడ ప్రమాదాలకు గురవుతాయని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రజలు ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు ఏర్పాటు చేశారు తప్ప బస్సు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు మండలంలోని పాలెం గడ్డ పాపన్న గారి పల్లి చిన్నబిడికి దేవపట్ల చిన్నమండెం గ్రామాలకు గతంలో ఆర్టీసీ బస్సులు ఉండేవి అప్పట్లో ఆర్టీసీ అధికారులు బస్సులను ఎందుకు ఆపేసారో అర్థం కావడం లేదని ప్రజలు చెబుతున్నారు ఈ గ్రామాలనుంచి నిత్యం ప్రజలు ఆటోలలో పట్టణ కేంద్రాలకు తరలి వెళ్తుంటారు ఉదయం సాయంత్రం సమయంలో ఆదేశాధికారులు బస్సులను నడిపితే బాగుండదని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తారు రోడ్డున పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



# అయ్యా నా ఇంటికి దారి చూపించండి

## సదుం మండలం ఊటుపల్లి, గ్రామవాసి వీరయ్య ఆవేదన - కనికరించి అధికారులు



**పీలేరు మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, సదుం మండలం, ఊటుపల్లి గ్రామం. శివపురంలో సర్వే నెం.6/2లో తూర్పు-పడమర 40 అడుగులు, ఉత్తర-దక్షిణం 30 అడుగులు కొలతలతో ఇంటిని నిర్మించుకొని సదరు ఇంటిలో నేను, నా భార్య గౌరవమ్మ మా అత్త జె. లక్ష్మీదేవి. మామ జె. చెంగయ్య, నా కుమార్తెలు 1.సి. ప్రేమ(6నెలల గర్భవతి), 2. సి. రాజేశ్వరి (6మంది కుటుంబ సభ్యులు) అందరం కలిసి 5ఆవులు మరియు కోళ్ళు తో నివాసము వున్నాము. మా ఇంటికి కరెంటు బిల్లు మరియు పంచాయితీ వారికి ఇంటి పన్ను కూడా కడుతున్నాము. కానీ మాకు సుమారు 15 సంవత్సరముల నుండి ఇంటికి దారి పూర్తిగా లేదు. చుట్టూ వంకలు వున్నవి. వర్షాకాలంలో వరదులు వస్తాయి. పాములు ఎప్పుడు ఏ వైపునుండీ వస్తాయో తెలియ నిరంతరం ప్రాణాలు అరచేతిలో పట్టుకొని దిన దిన మండంగా జీవనం సాగించుచున్నాము. మా ఇంటికి దారి కావలెనని చాలాసార్లు సదుం మండల తహశీల్దారు వారికి అర్జీ పెట్టుకొని విన్నవించుకోవడం జరిగినది. కానీ ఇంతవరకు మాకు ఎటువంటి దారి చూపించ లేదు. మా ఇంటికి దారి సమస్యను పరిష్కరించలేదు. రెవెన్యూవారు పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఇవ్వడం జరిగినది. మండల సర్వేయర్ గారు వచ్చి మా ఇంటి దారికి కూడా లే-అవుట్ 2020వ సంవత్సంరంలోనే ఇవ్వడం జరిగినది. కానీ కొంతమంది మా ఇంటికి దారి ఇవ్వనివ్వకుండా మమ్ములను మా పిల్లలను (ఆడపిల్లలను) అని కూడా చూడకుండా తిట్టుతూ, మానసికంగా ఇబ్బందులు పెట్టడం జరిగినది. ఈ విషయమై సదుంపోలీస్‌స్టేషన్‌వారికి, చిత్తూరు జిల్లా యస్.పి. కి కంప్లైంట్ పెట్టుకోవడం జరిగినది.కావున ఇప్పుడైనా మా సమస్యను ఎలక్ట్రానిక్ ఫ్రంట్ మీడియా ద్వారా మా ఇంటికి దారి లేని సమస్యను తమరి దృష్టికి తీసుకురావడం జరిగినది. కావున తమరు ఇప్పుడైనా మా సమస్యను ప్రభుత్వం అధికారులకు చేరవేసి మా సమస్యను పరిష్కరించాలని బాధితులు వేడుకుంటున్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం మరిచిన అధికారం

## తుఫాను సమయంలో హడావుడి చెట్టును పరిశీలించిన పని శూన్యం




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావంతో ఎక్కడా ఎటువంటి ఆస్తి నష్టంప్రాణనష్టం, జరగకుండా చూడా లన్న ప్రభుత్వం లక్ష్యం ఆ లక్ష్యానికి చేరువుగా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తుఫానులు జిల్లా వ్యాప్తంగా జల్లెడ పట్టారు. వంకలు వాగులు, చెరువులు పరిశీలించారు. ఈ నేపథ్యంలో మంగళవారం, సాయంత్రం సత్యం ఫ్యాన్సీ స్టోర్ వద్ద ఉన్న చెట్టు ఒరిగింది హడావుడిగా అధికారులు వచ్చారు. బుధవారం, చెట్టును తొలగిస్తామని చెప్పారు. కానీ హడావిడి అప్పటి వరకేనా ఇప్పుడు మరిచారా అన్న మాటలు పాత బస్టాండ్‌లో అధికారుల పనితీరులో ప్రజలు మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ ,విద్యుత్ శాఖ ,ఆర్ అండ్ బి, ఆ చెట్టును పరిశీలించి గోడను సైతం పెళ్ళగించి నె రలు కనపడుతున్న దృశ్యాన్ని చూశారు. అందుబాటులో క్రన్ పరికర యంత్రం లేదని ఉదయాన్నే వస్తుందని పాత బస్టాండ్‌లో వ్యాపారస్తులకు నమ్మబలికారు. బుధవారం, పొద్దున్నే చూస్తే సాయంత్రం చూసిన అధికారుల దాఖలాలు కనపడలేదని ప్రజలు ముక్కున వేలు వేసుకున్నారు. వేల మంది ప్రయాణికులు ప్రధాన రహదారి పైన వెళ్లాలి వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఇంకా వర్షాలు కురిసే కొద్దీకి ఉన్నట్టుండి చెట్టు కూలితే ప్రమాదం ఎవరికి ఆయా శాఖల వారికి ఏమన్నా బాధ కలుగుతుందా ఆ బాధ భరించేది ప్రజలే కదా వారికి ఏమి కానీ ప్రజలు అనే పరిస్థితి ఏర్పడింది ఉన్నత స్థాయి అధికారులు చూడవచ్చు ప్రమాదకరంగా ఉన్న ఈ చెట్టును తొలగించి పాత బస్టాండులో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, జరగకుండా చూడాలని పాత బస్టాండ్‌లో నివసిస్తున్న ప్రజలు దుకాణదారులు ఉన్నత స్థాయి అధికారులను కోరారు.

# కోరం లేని కారణంగా మండల సర్వసభ్య సమావేశం వాయిదా

## - నవంబర్ 12వ తేదీన అవిశ్వాస తీర్మానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** సంఖ్యా బలం లేని కారణంగా బుధవారం జరుగవలసిన బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీడీవో షుకూర్,ఎంపీపీ లక్ష్మీనరసమ్మ మండలంలోని వివిధ శాఖ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.ఎంపీటీసీలు మరియు సర్పంచులు సమావేశానికి హాజరు కాలేదు.ఎంపీడీవో మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాప్రతినిధుల కోసం చూసి అనంతరం సమావేశాన్ని వాయిదా వేశారు. తదుపరి సమావేశం తేదీని రేపు తెలుపుతామని ఎంపీడీవో తెలిపారు.సమావేశం సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా బి.కొత్తకోట సి.ఐ బి.గోపాల్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.బి. కొత్తకోట మండలంలోని 11 మంది ఎంపీటీసీలు అందరూ కూడా వైఎస్సార్సీపీ పార్టీకి చెందినవారు. ఎంపీటీసీలందరూ ప్రస్తుత ఎంపీపీ లక్ష్మీ నరసమ్మను గత మండల సమావేశం జరిగినప్పుడు తన పదవికి తక్షణం రాజీనామా చేయమంటే ఎంపీపీ తన పదవికి రాజీనామా చేయలేదు.దీంతో ఈ మండల సమావేశాన్ని ఎంపీటీసీలు మరియు సర్పంచులు బహిష్కరించి సమావేశానికి హాజరు కాలేదు. అదేవిధంగా ఎంపీపీపై ఇచ్చిన అవిశ్వాసం తీర్మానంపై చర్చించడానికి మదనపల్లి సబ్ కలెక్టర్ నవంబర్ 12వ తేదీన బి.కొత్తకోట మండల ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగే సమావేశానికి కావాలని సభ్యులకు నోటీసులు జారీ చేశారు.వచ్చే నెల 12వ తేదీన బి.కొత్తకోట ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఉంటుందని తెలిసిం ది.అయితే మండల సర్వసభ్య సమావేశానికి సంబంధం లేని వారు హాజరవుతున్నారని,కేవలం ప్రజా ప్రతినిధులు మాత్రమే హాజరయ్యే విధంగా అధికారులు చొరవ చూపాలని ఎంపిటిసిలు సూచించారు.

